26 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 59 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు నివాసానికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

ఇటీవల మరణించిన ఎమ్మెస్సార్ సతీమణి సుగుణదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బండి సంజయ్

తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేకించి సొంత జిల్లా కరీంనగర్ అభివృద్ధిలో తనదైన ముద్రవేసిన ఎమ్మెస్సార్ కు జీవితాంతం సుగుణదేవి తోడు నీడగా నిలిచారన్న బండి సంజయ్

సుగుణదేవి ఆత్మకు శాంతి చేకూరాలని, ఎమ్మెస్సార్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బయలుదేరిన బండి సంజయ్

ఈరోజు ఉదయం హుస్నాబాద్ లో ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ వెలుతురు జూలై 25:

# మాల్దీవులకు భారత్ అండ

- రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం
- ప్రధాని మోడీ వెల్లడి


న్యూఢిల్లీ,జూలై25( వెలుతురు): భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్



ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ– అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

- రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది

ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు

బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,జూలై25( వెలుతురు): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్–2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు–దన్నారు. మెట్రో విషయంలో

# బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలది ద్వంద నీతి సరికాదు

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి కొండా సురేఖ

ఢిల్లీ వెలుతురు జూలై 25: తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ మంత్రిగా... బీసీ బిడ్డగా... ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే... తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో



ప్రవేశపెట్టి... కేంద్రానికి పంపిస్తే... బీజేపీ దాన్ని ఆపిందని... ఇది సహేతుకం కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు. అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా... ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

- 28న జరపాలని సిఎం నిర్ణయం

హైదరాబాద్,జూలై25( వెలుతురు): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు–తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా

# డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ

- ఆపరేషన్ సిందూర్‌లో వీటి సత్తా చాటాయి,
- ఎస్తోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, జూలై25( వెలుతురు): డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ–గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కుల గణన సర్వే చేశాం...

- బీసీ కుల గణన కు వ్యతిరేకంగా బిజెపి సుప్రీంకోర్టులో అఫీడవిట్ దాఖలు చేసింది
- ఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు..






# ఐదోరోజూ సాగని పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన
- సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

న్యూఢిల్లీ,జూలై25( వెలుతురు): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు.

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

- ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కామారెడ్డి,జూలై25( వెలుతురు): సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా

# ప్రధాని మోడీనే అవమానిస్తారా



- పొన్నంనో...మహేశ్ గౌడ్‌నో సిఎం చేస్తారా
- సిఎం రేవంత్ వ్యాఖ్యలకు బిజెపి అధ్యక్షుడు రామ్ కౌంటర్

హైదరాబాద్,జూలై25( వెలుతురు): రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని

# కుప్పంలో 250 కుటుంబాల దత్తత

- పి-4 లోగో ఆవిష్కరణలో చంద్రబాబు



అమరావతి,జూలై25( వెలుతురు): కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు– ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన

(మొదటి పేజీ తరువాయి..)

# మాల్దీవులకు భారత్ అండ

అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఏపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి ఆమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు. సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. నిన్న(గురువారం) దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ... ఖర్గే ,రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తు చేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని... వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని... సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.

## బిసి రిజర్వేషన్లు తప్పల తడక

కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర-రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ



సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్టోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ-, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కుల గణన సర్వే చేశాం...

**న్యూఢిల్లీ వెలుతురు జూలై 25:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కుల గణన సర్వే చేశామని,. బీసీ కుల గణన కు వ్యతిరేకంగా 2022 లో బిజెపి సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందనీఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఢిల్లీ తల్కోటరా స్టేడియంలో బాగెదరి న్యాయ సమ్మేళనం సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై వ్యాఖ్యలు చేశారు. ఇంకా సభలో ఆయన ఏమన్నారంటే.... న్యాయ సమ్మేళనంలో దేశ వ్యాప్తంగా విచ్చేసిన వెనుకబడిన తరగతుల ముఖ్య నేతల సోదర సోదరీమణులకు తెలంగాణ రాష్ట్రం తరుపున స్వాగతం తెలియజేస్తున్నటు చెప్పారు. భారత్ జోడోయాత్ర లో రాహుల్ గాంధీ జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ ఎవరెంతో వారికంతా సామాజిక న్యాయం జరగాలని చెప్పారు తెలంగాణ లో మన ప్రభుత్వం ఏర్పడగానే కుల గణన సర్వే చేశాం కేంద్ర ప్రభుత్వం దానిని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది నేను చాలా



అదృష్టవంతుండిని NSUI సైనికుడిగా ఎన్నో పోరాటాలు చేశాను 2009-14 వరకు ఎంపీ గా ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాను.. తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీ మంత్రిగా బీసీ కుల గణన బిల్లు శాసన సభ లో పెట్టే అవకాశం దక్కింది.. రాహుల్ గాంధీ గారి అభిప్రాయం ప్రకారం భవిష్యత్ లో ఓబీసీ లో బాగు కొరకు పోరాడతాను మనమంతా బీసీ లమంతా ఏకం కావాలి .. బీజేపీ నీ సూటిగా అడుగుతున్న రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి మీరు దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలి...ఇప్పుడు మీరు చేయకపోతే రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో మేము దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తాం బీసీ ల రిజర్వేషన్ల విషయంలో మండల కమిషన్ తెస్తే కమండల్ అన్నారు రాహుల్ గాంధీ న్యాయం గురించి మాట్లాడుతున్నారు..కాంగ్రెస్ పార్టీలోని వెనుకబడిన తరగతులకు న్యాయం జరుగుతుంది మనమంతా ఐక్యంగా ఉండాలి. మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కుల గణన చేసి తీరాల్సిందే..ఏ ప్రభుత్వమైనా బీసీ లకు తలవంచాల్సిందే.. ఓబీసీ ల ఐక్యతకు అభివృద్ధికి రాహుల్ గాంధీ గారికి మద్దతు నిల్వండి సభ కు వచ్చిన మాజీ ముఖ్యమంత్రులు , పీసీసీ అధ్యక్షులు ముఖ్య నేతలు నాయకత్వం వహించండి.. వచ్చే రోజులు వెనుకబడిన తరగతుల వే..అందరం ఐక్యంగా ఉందాం.. మనకి వచ్చే రోజుల్లో న్యాయం జరుగుతుంది బీసీ కుల గణన విషయంలో మా ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకత్వం గా ఉంటుంది మీకు ఏ అనుమానాలు ఉన్నా మా ప్రభుత్వం మేము సహకరిస్తాం..

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# ప్రధాని మోడీనే అవమానిస్తారా

ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు. నరేంద్ర మోడీ బిసి కాదని రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్వర్టడ్ అని రేవంత్ రెడ్డి కొత్త పదం సృష్టించారని రామచందర్ రావు ఎద్దేవ చేశారు.అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రానివారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీ-ని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు.



# కుప్పంలో 250 కుటుంబాల దత్తత

మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు- వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు- ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# 2021 నుండి 2025 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు

**- ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు**

**- వెల్లడించిన విదేశాంగ శాఖ**

**న్యూఢిల్లీ,జూలై25( వెలుతురు):**

ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్టు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు).

ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది.

జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది.సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది.

అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

# జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్ లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందించాలి

కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని ఇచ్చిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు



న్యూఢిల్లీ వెలుతురు జూలై 25: తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్ లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు,గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం ఢిల్లీ లోని ఆయన నివాసంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్నాని మారుతి సాగర్ నేతృత్వంలో భేటీ అయిన సంఘం నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టు హెల్త్ కార్డులు( JHS) కేవలం నిమ్స్ లో మాత్రమే చెల్లుబాటు అవుతున్నాయని, గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఈ క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అనుమతించేవారని అయితే ప్రస్తుతం కొన్ని లిమిటెడ్ ఆసుపత్రుల వారు, నిమ్స్ ఆసుపత్రి వారు మాత్రమే వీటిని అనుమతిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. అయితే రాష్ట్రంలో దాదాపు 23 వేల మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వీరి సౌలభ్యం కోసం భువనగిరిలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ( ఎయిమ్స్) లో ఈ హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడటంతో పాటు కొన్ని ప్రత్యేక వసతులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ విషయమై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి తనకు ఇప్పటికే ఈ విషయంలో ఒక ఆలోచన ఉన్నదని, జర్నలిస్ట్ లతో పాటు దివ్యాంగులకు కూడా ఎయిమ్స్ లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా త్వరలోనే సంబంధిత కేంద్ర పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రితో భేటీ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, TUWJ ఢిల్లీ స్టేట్ ఇంచార్జ్, బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, ఢిల్లీ అధ్యక్షుడు నాగిల్ల వెంకటేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, నేతలు కొన్నోజు రాజు, మేక గోపికృష్ణ, ముక్కాల సతీష్, రాజ్ కుమార్ గుజరాతి, పబ్బా సురేష్ పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్ పోర్టుకి నిధులిచ్చినందుకు సీఎం రేవంతన్నకు థ్యాంక్స్

**- ఇది వరంగల్ ప్రాంత దిశను మార్చేసే ప్రాజెక్టు**

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పష్టీకరణ**



హైదరాబాద్ వెలుతురు జూలై 25: వరంగల్ ప్రాంత దిశదశను మార్చేసే మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా... అందుకు కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జ్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

## టియుడబ్ల్యూజె -ఐజెయుకు మద్దత్తు తెలిపిన నాజా

**- తృతీయ మహాసభ కు విచ్చేసిన నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ల జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం**

**- తృతీయ మహాసభలో ఎమ్మెల్యే మేఘా వాద్దాన్నాలపై సంతోషం వ్యక్తం..!**

**- ఎట్టి పరిస్థితిలోను జర్నలిస్ట్ లపై తప్పుడు కేసులు పెట్టొద్దని సూచన..!**

**- సూచనపై స్పందించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాజా అధ్యక్షులు..**

**- జర్నలిస్ట్ లకు ఎమ్మెల్యే సహకారం అందించటంపై హర్షనీయం..!**

**- జర్నలిస్ట్ ల సమస్యలపై కూడా అందరూ ఐక్యతతో ఉండాలని పిలుపు...!**






వనపర్తి వెలుతురు జూలై 25,2025: టీయుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో మూడవ జిల్లా తృతీయ మహాసభ లో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ప్రజాశక్తి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. వీరితోపాటు ఐ జె యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి మరియు నాజా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాజా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ టీయుడబ్ల్యూజే ఐజేయు కు నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటుందని అదేవిధంగా జర్నలిస్టులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులు వంటి కక్ష సాధింపు చర్యలు ఈ ప్రభుత్వంలో ఎట్టి పరిస్థితిలో ఉండరాదని, ప్రజల లేదా ప్రభుత్వ శాఖల్లో జరిగే అక్రమాలపై రాసిన వార్తలపై వాస్తవ అవాస్తవాలను బేరీజు వేసుకొని అధికారులు మరియు అన్ని పార్టీల రాజకీయ నాయకులు స్పందించాలని, జర్నలిస్ట్ లపై కక్షసాధింపులకు పాల్పడవద్దని, లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు లంచాలకు చేయి చాచగా లేనిది జర్నలిస్ట్ లు యాడ్స్ టార్గెట్ కోసమో లేదా వృత్తి నిర్వహణలో భాగంగానో జర్నలిజంపై ఉన్న మక్కువలో భాగంగా మీ వ్యక్తి గత ప్రచారం కోసం సైతం పుక్కడికి సంవత్సరం మొత్తం వార్తలు రాస్తున్న జర్నలిస్ట్ లకు మీరు ఇచ్చే యాడ్స్ లేదా మరోటి సైతం తృణమే అని గ్రహించాలి తప్పుడు కేసుల వైపు మొగ్గు చూపటం సరికాదని అదేవిధంగా అమరచింతలో ఇందిరమ్మ ఇండ్ల విషయంపై సూచన ప్రాయంగా రవి అనే వ్రతి నిధి వార్తలు రాస్తే కేసులు పెట్టటం సరికాదని, అది కాంగ్రెస్ పార్టీ హయాంలో అసలే సరికాదని ఇటువంటి చర్యలకు పాల్పడితే, రాజకీయ నాయకులు వార్తను వార్తగా చూడకుండా తప్పుడు కోణంలో చూస్తే జర్నలిస్ట్ ల ఐక్యతను సైతం రుచి చూపాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా ఇకపై ఒక్క జర్నలిస్ట్ కు అన్యాయం జరిగిన వందమంది జర్నలిస్ట్ లు స్పందించి చక్రదిగ్బంధం సైతం చేయాలని మన ఐక్యతే మన బలం, బలగం కావున ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ మనమందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లే విధంగా కోరో ఇబ్బందినైనా ఎదుర్కొనే సామర్థ్యం చెందించి వచ్చిన ఏ జర్నలిస్ట్ కు అన్యాయం జరిగిన నాజా జాతీయ అధ్యక్షులు గా ముందుండి కాపాడేందుకు నా వంతు పూర్తి సహకారం ఉంటుందని అవసరైనా సమస్యల్లో ఉంటే 9441739988 నెంబర్ కు పూర్తి ఆధారాలతో వాట్సాప్ లేదా కాల్ చేసి సహకారం పొందవచ్చని అన్నారు.

# జన గణన లో కుల గణన జరగాలని చెప్పింది రాహుల్ గాంధీ యే...

**.- కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి రాలేకపోయినా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపట్టాం.. దేశానికి ఆదర్శంగా నిలిచాం....**

**- రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్**



న్యూఢిల్లీ వెలుతురు జూలై 25: రాహుల్ గాంధీ భారత్ జోడియాత్ర సందర్భంగా అసమానతలు గమనించిన జన గణన లో కుల గణన జరగాలని చెప్పారని, అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కాంగ్రెస్ దేశవ్యాప్తంగా అధికారంలోకి రాలేకపోయినా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.తెలంగాణ భవన్ లో మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరి లతో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన అంశాలు, విషయాలేమిటంటే....ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనాయకులు రాహుల్ గాంధీ తో బీసీ రిజర్వేషన్ల, కులగణన అంశాలపై సమావేశం జరిగిందని చెప్పారు. ముఖ్యంగాఫిబ్రవరి 4 తేదీ 2024 కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకొని ముందుకు పోయామని చెప్పారు. మధ్యలో పార్లమెంట్ ఎన్నికలు జరగడం వల్ల కొంత జాప్యం జరిగింది సైద్ధాంతికంగా ,న్యాయపరంగా అన్ని రకాల అంశాలను అధిగమించి ప్రశ్నావళి తయారు చేసి అనేక మంది అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది 56 ప్రశ్నలు ,అందులో ఉప ప్రశ్నలు తయారు చేయడం జరిగింది 150 ఇళ్లకు ఒక గుర్తింపు గా చేసుకొని ఆ ఇళ్లకు స్టిక్కర్ అతికించి ఒక ఎన్యూమరేట్ ను నియమించడం జరిగింది ప్రతి 10 మంది ఎన్యూమరేటర్ ల కు ఒక మండల స్థాయి పరిశీలకుడు ,జిల్లా స్థాయి పరిశీలకుడు, చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో ప్లానింగ్ డిపార్ట్మెంటు పర్యవేక్షణ కుల గణన జరిగింది బీసీ కమిషన్ సూచన మేరకు ఈ కుల గణన జరిగింది రాష్ట్రవ్యాప్తంగా మూడున్నర కోట్ల మంది ప్రజలు స్వచ్ఛందంగా కులగణలో పాల్గొన్నారు ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చిన సమాచారం 80 కోట్ల పేపర్లు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి దానిని కంప్యూటరీకరణ చేసుకుని సమాచారాన్ని భద్రపరుచుకొని సబ్ కమిటీ పరిశీలించి కేబినెట్ కి పంపించి కేబినెట్ ఆమోదం తరువాత ఫిబ్రవరి 4,2025 న దానిని చట్టం చేయడం జరిగింది బీసీ లకు స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టం చేసి గవర్నర్ దగ్గరకు పంపాం ఫిబ్రవరి లో గవర్నర్ దగ్గరకు పంపిన బిల్లు ఏప్రిల్ 30 నాడు న్యాయ సలహా తరువాత రాష్ట్రపతి దగ్గరకు పంపారు ప్రస్తుతం బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉంది మొన్న ఢిల్లీకి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, ముగ్గురు బలహీన వర్గాల మంత్రులం ఎక్కుర్ట్ కమిటీ ఖర్గే, రాహుల్ గాంధీ లతో సమావేశం జరిగింది మన ఆకాంక్ష రాహుల్ గాంధీ ఆలోచన జత్తె అవాధి ఉత్తే ఇసేదారి అన్న తరువాత దానిని అమలు చేయాలని ఈ అంశాన్ని క్లియర్ చేయాలని ఏఐసిసి భాగస్వామ్యం తీసుకొని ఎక్స్పర్ట్ కమిటీ ఏం చేస్తే బాగుంటుంది అని అనేక సూచనలు తీసుకున్నాం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దాని మిత్ర పక్షాలు ,ఎంపీలు ఏఐసిసి నాయకులు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో సమావేశమైనప్పుడు ఇది దేశ వ్యాప్తంగా జరగాల్సిందే అని చెప్పారు దీనిలో మేము ఏ రాజకీయ పార్టీలను నిందించడం లేదు తెలంగాణ శాసన సభ లో బీజేపీ తో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి బిల్లు పెక్రగేవం అయింది బలహీన వర్గాలకు సంబంధించిన ఉజ్వల భవిష్యత్తు కనుదే సందర్భంలో లోకసభ, రాజ్యసభ ప్రతి పక్ష నాయకులు దేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు దేశ వ్యాప్తంగా చర్చ చేసే ప్రయత్నం చేస్తున్నారు కిషన్ రెడ్డి మాటలు ఐక్యంగా ముక్తకంఠం తో ఖండిస్తున్నాం మిది ఫ్యూడలిస్ట్ పార్టీ ఆనాడు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మండల కమిషన్ తీసుకొచ్చి దానిని నీరుగార్చేందుకు కమండల తీసుకొచ్చారు మీది రిజర్వేషన్లను వ్యతిరేకించిన పార్టీ సభ్యులు మీరు పెత్తందారులకు తప్ప బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లేదు తెలంగాణకు బిజెపి బలహీన వర్గాల ముఖ్యమంత్రిని ప్రకటించారు.. కనీసం ప్రతిపక్ష నాయకుడుని కూడా బీసీకి ఇవ్వలేదు బండి సంజయ్ బీసీ పార్టీ అధ్యక్షుడిగా ఉండే.. అకస్మాత్తుగా తొలగించి మీరు అధ్యక్షులు అయ్యారు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆనాడు నవ సంఘర్షణ సమితి మురళీధర్ రావు మండల కమిషన్ కు వ్యతిరేకంగా వచ్చినాడు పోరాటాలు చేసి బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రామచంద్రరావును తీసుకొచ్చి బిజెపి అధ్యక్షుడుని చేశారు ఆయన ఒక ఫ్యూడలిస్ట్ సిస్టమ్. ఆయన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా వస్తాయి అంటారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం మీరు బిఆర్ఎస్ తో కుమ్మక్కై గెలుస్తున్నారు కిషన్ రెడ్డి బీజేపీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా మా ముఖ్యమంత్రి గారు చెప్పారు ప్రధానమంత్రి గారి అపాయింట్మెంట్ తీసుకొమ్మని తెలంగాణ బలహీన వర్గాల అంశానికి సంబంధించిన అంశం బలహీన వర్గాలకు లాభం జరగాలి మీరు ఇలా వ్యతిరేకిస్తే మా కుల సంఘాలు బలహీన వర్గాల సంఘాలు తెలంగాణ లో మిమ్మల్ని అడుగు కూడా పెట్టనియ్యదు చాలా సంవత్సరాల తర్వాత బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవకాశం వచ్చింది వేదిచూసే ధోరణి తో సానుకూల ప్రయత్నం చేస్తున్నాం నోటికొచ్చే కాదును బిజెపి తన్నే ప్రయత్నం చేయవద్దు బీజేపీ లో ఉన్న బీసీ నాయకుల్లారా కిషన్ రెడ్డి,రామచంద్రరావు లాంటి బీసీ ల వ్యతిరేక మాటలు వినండి తెలంగాణ ఉద్యమం లో మా పార్టీలోని మేము కొట్లడినం ..మాది సామాజిక పార్టీ సామాజిక న్యాయానికి బ్రాండ్ అంబాసిడర్ మా కాంగ్రెస్ పార్టీ మీ పార్టీలో గొంతు విప్పకపోతే అణిచివేత కు గురవుతారు జరుగుతున్న వాస్తవాలను పరిశీలించే ప్రయత్నం చేయండి బిజెపి బీసీలకు మా కన్నా ఎక్కువ ఏం చేసింది బీసీ ల రిజర్వేషన్ల ప్రస్తావని తీసుకొస్తున్నారు పక్కన ఆంధ్రప్రదేశ్,మీరు పరిపాలిస్తున్న గుజరాత్ లో రిజర్వేషన్లు తొలగించి రండి అక్కడ తీయకుండా పొత్తులో ఉండే రాష్ట్రాల్లో మాట్లాడరు ఇక్కడ బీసీ లకు రిజర్వేషన్లు జరుగుతుంటే ఒక అపోహ సృష్టిస్తున్నారు తెలంగాణ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి కామారెడ్డి డిక్లరేషన్ నుండి విప్లవాత్మక మార్పులు జరుగుతాయి భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా ఫిబ్రవరి 4 20 25 చట్టం చేసే వరకు అక్కడి నుండి గవర్నర్ రాష్ట్రపతికి పంపించే వరకు మా చిత్త శుద్దితో పనిచేశాం మేధావులు ,విద్యార్థులు నాయకత్వం ,ప్రజా ప్రతినిధుల శ్రమను బీజేపీ నీరుగార్చే ప్రయత్నం చేస్తుంది తెలంగాణ ఉద్యమంలో జేఏసీ గా ఏర్పడినట్టు బలహీన వర్గాల రిజర్వేషన్లు కాపాడుకోవడానికి అదే విధంగా ముందుకు కదలాలి రిజర్వేషన్లు పెరిగితే అధికంగా సామాజికంగా రాజకీయంగా ఉద్యోగాలపరంగా విద్యా రంగాల్లో అభివృద్ధి జరిగి వచ్చినట్టు తెలంగాణలో ద్వారా దేశవ్యాప్తంగా బలహీన వర్గాలకు న్యాయం జరగడానికి రాహుల్ గాంధీ కంకణం కట్టుకున్నారు రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు..రెట్టింపు ఉత్సాహంతో బలహీన వర్గాలకు న్యాయం చేస్తానని చెబుతున్నారు బిజెపి, బీఆర్ఎస్ ,టిడిపి , ఏ పార్టీలో ఉన్నా బీసీ బిడ్డలు స్వాగతించండి మీ పార్టీలు మాకన్నా ఎక్కువ చేసి న్యాయం చేస్తామని కీర్తి దక్కించుకోండి రాజకీయంగా బీసీ లకు వ్యతిరేక విధానాలు మా మీద రుద్ది మాకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదు మాది సెక్యులర్ పార్టీ మాకు ఒక ఆలోచన విధానం ఉంది.. ఎవరి పక్షం కాదు ప్రధాన మంత్రి బీసీ అని చెప్పుకునే ఆయన తెలంగాణ లో 9 శాతం లేని వారికి %వ్యం% రిజర్వేషన్లు ఇచ్చారు మేము ఏం న్యాయం చేశాం 56 శాతం ఉన్న మాకు ఎందుకు ఇన్ని పరీక్షలు ఇంత వివక్ష 2022 లో సుప్రీంకోర్టులో ఎందుకు అఫిడవిట్ ఇచ్చారు రాహుల్ గాంధీ ఓపెన్ మైండ్ తో ఉన్నారు.. మీది కుట్ర బుద్ది మాది పేదలు ,బడుగు బలహీన వర్గాల మైనార్టీల పట్ల ప్రత్యేక పాలసీ ఉంటది..


## కృత్రిమ కల్లును తయారు చేస్తున్న వ్యాపారులు..

# తాగితే ఇక అంతే!

హైదరాబాద్ వెలుతురు జూలై 25: సేదతీర్చుకోవడానికి గ్రేటర్ హైదరాబాద్ కూలీలు మరియు జిల్లాలలో గ్రామాల్లో వ్యవసాయ కూలీలు తాగే కల్లులో మత్తు కోసం ఆల్‌ఫ్రాజోలం, డైజోఫాం, క్లోరో హైడ్రేట్ తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలుపుతున్నారు. దీంతో కల్లు ప్రియులు బానిసలుగా మారి చివరకు తమ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అబ్కారీ శాఖ కేవలం మొక్కుబడిగా దాడులు నిర్వహించి గుట్టుగా మామూళ్లు అందుకుని చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మరియు జిల్లాలలో గ్రామాల్లో రెండు, మూడు రకాల మందు కల్లు దొరుకుతుందని కల్లు ప్రియులు ఉదయం నుంచి రాత్రివరకు బారులు తీరి కల్తీ కల్లులో మునిగి తేలుతున్నారు. ఈ కల్లు వరుసగా నాలుగైదు రోజులు తాగితే మరుసటి రోజు పక్కా సేవించాల్సిందే. లేదంటే మతిభ్రమించి వింతచేష్టలు చేస్తారు. గ్రేటర్ హైదరాబాద్ మరియు జిల్లాలలో కొన్ని గ్రామాల్లో యువతకు అనువుగా దూరంగా దుకాణాలు ఉండటంతోపాటు కల్లులో కిక్కు ఎక్కువ ఉంటుందని కల్తీ కల్లుకు బానిసలైపోయారు.

### లిక్కర్ కిక్కు ఎక్కకపోవడంతో

ముఖ్యంగా యువతనే టార్గెట్ చేసి కల్తీ కల్లుకు బానిసలుగా మార్చి కొందరు దళారులు మత్తు పదార్థాలతో తయారు చేసిన కల్తీ కల్లు విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ కూలీలు మరియు జిల్లాలలోని గ్రామాలలో వ్యవసాయ కూలీలతోపాటు ఇతర పనులు చేసుకునే కూలీలు పని దిగగానే కేవలం సేదతీర్చుకునేందుకు కల్లు తాగడం ఆనవాయితీగా ఉండేది. కానీ వారిలో చాలామంది లిక్కర్ వైపు వెళ్లి పోయారు. లిక్కర్ కిక్కు ఎక్కకపోవడంతో అల్ఫ్రోజోం, గుల్బారం, డైజోఫామ్, క్లోరోహైడ్రేట్ తదితర నిషేధ మత్తు రసాయనాలతోపాటు అమ్మోనియం, సోడాయాష్, కుంకుడుకాయ రసంతో తయారవుతున్న కల్తీ కల్లుకు అలవాటుపడ్డారు. దీంతో సంబంధిత కల్లు దుకాణాలలో కల్లు ప్రియులతో కళకళలాడటంతో కల్తీ కల్లు విక్రయదారులు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. నిత్యం కాసులు కురిపించే కల్తీ దందాను వ్యాపారులు ఎందుకు వదులుకుంటారు? ఎవరికి ప్రాణనష్టం జరిగితే మాకేంటి మా కల్తీ కల్లు వ్యాపారం నడిస్తే చాలు అంటున్నారు కొందరు అక్రమవ్యాపారులు.



### అబ్కారి శాఖ మాత్రం ఇంకా మొద్దు నిద్ర

ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ కూలీలు మరియు జిల్లాలలోని గ్రామంలలో కల్తీ కల్లు తాగి ఇంటికి చేరుకున్న తరుణంలో తరుచూ ఎన్నో రోడ్డు ప్రమాదలు తలెత్తి కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. కల్లు బానిసలు ప్రతి రోజు గ్రేటర్ హైదరాబాద్ మరియు జిల్లాలలోని గ్రామాలలో మత్తెక్కించే కల్లు దొరుకుతుందా అంటూ ఫోన్లలో వాట్సాప్ చాటింగ్లు చేసుకుని కల్లు దుకాణాలను ఎంచుకొని గుంపులుగా వెళ్తున్నారు. సంబంధిత శాఖ మాత్రం ఇంకా మొద్దు నిద్రలోనే ఉండటం వెనుక పలు అనుమానాలకు తావిస్తుంది. కేవలం ఆదివడపాపా సోదాలు నిర్వహిస్తూ ప్రజలను, ప్రభుత్వాన్ని మభ్యపెట్టి దండిగా నెలసరి మామూళ్లు దండుకుంటున్నారు. ఈ అల్ప్రోజోం, గుల్బారం లాంటి దందా రాయుల్లు ముఠాలుగా మారి తమ పని తాము కానిస్తున్నారు. ఇకనైనా ఈ కల్తీ కల్లు వ్యాపారాలను, మత్తు పదార్థాల రవాణాకు అధికారులు అడ్డుకట్టవేసి అటకట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### నాడీ వ్యవస్థకు దెబ్బ

డైజోఫాం ఇతర రసాయనాలతో తయారు చేసిన కృత్రిమ కల్లును సేవించిన వారిలో నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది నీరసం, ఒంటి నొప్పులతో పాటు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. మానసిక విజ్ఞత కోల్పోయి పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. ఈ సమయంలో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణాలకే ప్రమాదం. ఈ క్షతగాత్రులకు సర్జరీల సమయంలో నొప్పి నివారణ కోసం ఇచ్చే మత్తు ఇంజక్షన్లు సైతం పని చేయవు. మోతాదుకు మించిన డోసు ఇంజక్షన్లు ఇవ్వాల్సి వస్తుంది. సాధ్యమైనంత వరకు ఈ కల్లును సేవించక పోవడమే ఉత్తమం అని డాక్టర్ లు తెలిపారు.

# సంపాదకీయం..

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు.

కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.



# శ్రావణమాసం ఆరంభం

## - శుభకార్యాలకు మంచి రోజులు

**విశాఖపట్టణం,జూలై25( వెలుతురు)**

గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు. పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసి పోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**మిత్రులారా.. మీరు మీ సొంత ఖర్చుతో తాగుతున్నారు, తప్పు లేదు.. కానీ..!**

**దయచేసి చిన్న మనవి..!!**

**రైతులకు వారు వాళ్ల పంట పొలాల్లో వ్యవసాయం చేస్తేనే మనకి మన భార్య పిల్లలకు కడుపు నిండుతుంది..!!**

**అలాంటి రైతుల పంట పొలాల్లో మీరు తాగిన మద్యం సీసాలు పగలకొట్టకుండా, ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉంటారని మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను..!!**

**ఎందుకంటే ఆ రైతుల్లో మీ తల్లిదండ్రులు కానీ, మీ బంధువులు కానీ ఎవరో ఒకరు ఉండొచ్చు..!!**

**మీరు పగలగొట్టి విసిరేసే (మద్యం సీసా పెంకులు) పొలం దున్నేటప్పుడు కానీ, పొలంలో తిరిగేటప్పుడు గాని వారి అరికాళ్ళల్లో కానీ ఎద్దుల అరికాళ్ళల్లో కానీ గుచ్చుకుంటే ఎంత బాధగా ఉంటుందో కొంచెం మనిషిగా మానవత్వం గా ఆలోచించండి ప్లీజ్..!!**

**ఈరోజు నుండే మీలో ఆ మార్పు రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను..!!**




# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

## - దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి

**న్యూఢిల్లీ,జూలై27( వెలుతురు):**



స్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# శ్రావణమాసం ఆరంభం

## వ్రతాలు, నోములకు పెద్దపీట

**తిరుమల,జూలై25( వెలుతురు):**



తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మివ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.

# తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎలక్షన్స్ తక్షణమే జరగాలి

**- లేకపోతే తాళం వేస్తా పంజాల జై హింద్ గౌడ్ తీవ్ర హెచ్చరిక**



**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**
తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలను ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించాలి అని పంజాల జై హింద్ గౌడ్ సినీ నిర్మాత డిమాండ్ చేశారు. కాలయాపన చాలు... సభ్యుల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి. ఎన్నికలు జరగకపోతే తెలుగు ఫిలిం చాంబర్ కార్యాలయానికి తాళం వేసే పరిస్థితి తలెత్తుతుంది, అని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో తెలుగు ఫిలిం ఛాంబర్ లో జరుగుతున్న అంతర్గత రాజకీయాలు, నిర్ణయాలలో పారదర్శకత లేకపోవడం తదితర విషయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యుల హక్కులను కాపాడేందుకు అవసరమైతే ఉద్యమానికి కూడా సిద్ధమన్నది ఆయన ఉద్దేశం. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలపై స్పష్టత లేని పరిస్థితి కొనసాగితే, మరిన్ని తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రముఖ సినీ నిర్మాతలు పతాని రామకృష్ణ గౌడ్ సినీ నిర్మాత, శంకర్, రమేష్, గౌతమ్ మోహన్ లు పాల్గొన్నారు. అలాగే సినీ పరిశ్రమలో పారదర్శకత, నియమ నిబంధనల పరిరక్షణకు మా ఎన్నికలు అత్యవసరమని వారు పేర్కొన్నారు. మీడియా, సినీ సర్కిల్‌లలో చర్చకు కేంద్రబిందువైన ఈ హెచ్చరికల నేపథ్యంలో సినీ పరిశ్రమ మండలి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# బీసీ రిజర్వేషన్ల పెంపుకు పార్టీలకతీతంగా బీసీ ఎంపీలందరూ కృషి చేయాలి

**- 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ముస్లిం రిజర్వేషన్లను అడ్డుపెట్టడం సరికాదు**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**
42 శాతం రిజర్వేషన్ల అమలకు ముస్లిం రిజర్వేషన్లు అడ్డంకి అనడం ఏమాత్రం సరి కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర బీహార్ వంటి రాష్ట్రాల్లో 29 ముస్లిం వర్గాల వారికి బీసీ కేటగిరి కింద రిజర్వేషన్లు పొందుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. 1979లో మండల్ కమిషన్ 29 వెనుకబడిన ముస్లిం కులాలను బీసీ కులాల్లో చేర్చిందని దాని ప్రకారమే వారు బీసీలుగా రిజర్వేషన్లు పొందుతున్నారని పేర్కొన్నారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత వాళ్ళ రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్లు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలకు రాజకీయాలకు అతీతంగా బీసీ ఎంపీలు అందరూ కృషి చేయాలని లింగంగౌడ్ అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# నేడే టిజిఓ హైదరాబాద్ జిల్లా, నగర శాఖ సంయుక్తంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్





**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**
దీర్ఘకాలికంగా ఉన్న అధికారుల పి ఆర్ సి. గెస్ట్ అధికారులకు ఇళ్ల స్థలాలు. హెల్త్ కార్డు ప్రమోషన్లు డిపిసి తదితర సమస్యలపై టిజిఓ హైదరాబాద్ జిల్లా శాఖ మరియు హైదరాబాద్ నగర శాఖ సంయుక్తంగా నిర్వహించే ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ 26.07.2025 ఎస్వీ భవన్ మాసబ్ ట్యాంక్ నిర్వహిస్తారని తెలియజేసిన ఎం బి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు & డాక్టర్ గండూరి వెంకటేశ్వర్లు టీజీవో హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు ఏమే ఖాదర్. నిరంజన్ రెడ్డి..ద
భారత ఉపరాష్ట్రపతిగా ఓబీసీలకు అవకాశం కల్పించాలి

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బీసీ సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**
భారత ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన సందర్భంగా ఆ యొక్క స్థానాన్ని భర్తీ చేయడానికి బీసీని ఉపరాష్ట్రపతిగా నియమించాలని బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో కీలకమైన పదవులు అధ్యక్ష పదవులు అన్ని అగ్ర వర్ణాల వారికి కేటాయిస్తున్నారని ఈమధ్య కేంద్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు గవర్నర్లలో ముగ్గురు అగ్రకులాల వారికి కేటాయించారని ఉపరాష్ట్రపతి నైనా ఓబీసీలకు కేటాయించి కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

# సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చెయ్యాలి

**- ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి**

**- మోడల్ స్కూల్ టీచర్ల వేతనాలు 010 పద్దు ద్వారా చెల్లించాలి**


**- తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్**




**ఇబ్రహీంపట్నం వెలుతురు జులై 25:**
ఇబ్రహీంపట్నం మండలం ప్రభుత్వం సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనినూతన పిఆర్సి ని వెంటనే అమలు చేసి ఎన్నికలహామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( టి పి యు ఎస్ ) తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తపస్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని రెండవ రోజు వివిధ పాఠశాలలో సభ్యత అభియాన్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ఎస్ ఎస్ఏఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలనిఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈసందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి తపస్ సంఘ సభ్యత్వం తీసుకొని సంఘంలో సభ్యులుగా చేయడం జరిగింది ఈకార్యక్రమంలో తపస్ ఇబ్రహీంపట్నం మండలశాఖ అధ్యక్షులు వర్ల రాజేందర్ ప్రధానకార్యదర్శి రాపోల్, ప్రవీణ్ కుమార్. జిల్లా ఉపధ్యక్షులు ఉదారి నర్సింహా, జిల్లాబాద్యులు ఉదయ్ కుమార్ మండల కోశాధికారి రాముతపస్ భాద్యులు లలిత శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేసేటప్పుడు సమాచారం ఇవ్వాలి..

**- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**



**కూకట్ పల్లి జూలై 25 వెలుతురు:**
జిహెచ్ఎంసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేయు స్థలం కార్పొరేటర్‌కు సమాచారం లేకుండా చూసి నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శుక్రవారం జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో 10 నెలల క్రితం మంజూరైన అనుపమ బ్యాక్ సైడ్ సిమెంట్ రోడ్ పనులను ఎమ్మెల్యే అడ్డుకోవడం వలన వర్షం పడ్డప్పుడు రెండు ఫీట్లు నీళ్లు నిలవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రోద్బలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడం అనేది ప్రజాప్రతినిధుల హక్కులకు విరుద్ధం అన్నారు. ఇదే తీరుతో సాగితే ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని అన్నారు. వెంటనే రోడ్ పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలని అలాగే వడ్డేపల్లి ఎన్క్లేవ్ దగ్గర నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా వేసిన కల్వర్టు, రోడ్ లో స్ట్రీట్ లైట్స్ అమర్చాలని కమిషనర్ ను కోరారు.

# చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి వినతి

## చేనేత సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ



**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**
చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన సంఘాల నేతలు... శుక్రవారం హైదరాబాదులోని నివాసంలో రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసి పలు సమస్యలను విన్నవించారు... వాటిలో ముఖ్యంగా ప్రతి చేనేత మగ్గానికి ఉన్న జియో ట్యాగ్ అనుబంధ కార్మికులను మొత్తం ముగ్గురు ఉండేలా చూడాలని(గతంలో జియో ట్యాగ్ అనుబంధ కార్మికులు ముగ్గురు ఉండేవారు ప్రస్తుతం ఇద్దరికీ కుదించారు)... 350 సంఘాలకు సంబంధించిన 50 కోట్ల రుణాలను మాఫీ చేసి కొత్తగా మళ్లీ రుణాలను మంజూరు చేయాలని, చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.. తన రాజకీయ ప్రస్థానమే చేనేత సంఘాల సమస్యల పరిష్కారంతో మొదలైందని గుర్తు చేస్తూ... తప్పకుండా జియో టాగ్ అనుబంధ కార్మికుల పెంపు, రుణమాఫీ కొత్త రుణాల మంజూరు, చేనేత సంఘాలకు ఎన్నికల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసిన వారిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సిరిపురం, చౌటుప్పల్, మోత్కూరు, మునుగోడు, పలివెల, పుట్టపాక, సొసైటీ సభ్యులతో పాటు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సొసైటీ సభ్యులు ఉన్నారు...




ఏలూరు శ్రీనివాసరావు, ఏ.సత్యనారాయణ లను మరియు కేంద్ర కార్యవర్గ సభ్యులు టిజిఓ హైదరాబాద్ జిల్లా ఈసీ కమిటీ సమావేశానికి ఆహ్వానిస్తున్నాము. ఇట్లు. ఎంబి కృష్ణ యాదవ్. ఏమే ఖాదర్. టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ
**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**



# ఢిల్లీలో జరిగిన భాగేదరి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**న్యూఢిల్లీ వెలుతురు జూలై 25:**
శుక్రవారం రోజున ఢిల్లీలో జరిగిన భాగేదరి న్యాయ సమ్మేళనంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొనడం జరిగింది. వారు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలు నిర్మల కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రదానం



**హైదరాబాద్ వెలుతురు జూలై 25:**
ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బోనకల్ గ్రామానికి చెందిన బాలు నిర్మల కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో "బోయ జంగయ్య కథలు మానవతా దృక్పథము" అనే అంశంపై ఆచార్య మాదిరెడ్డి అండమ్మ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఆమెకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రదానం చేసింది



శుక్రవారం రోజున శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయమ్ తూర్కయంజాల్ గుడిలో శ్రావణమాసం మొదటి రోజు శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలందరూ కుంకుమార్చన కార్యక్రమాలు మొదటి రోజున ప్రారంభించడం జరిగినది ఇలాగే శ్రావణమాసం ప్రతి శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటలకు కుంకుమార్చన జరుపబడును శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం తూర్కయంజాల్
**తూర్కయంజాల్ వెలుతురు జూలై 25:**

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

## నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు



**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**
వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్–బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు– సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ–మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

# బీటిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేకు వినతి...

**వెలుతురు, కల్వకుర్తి 25 జూలై:**
నాగర్ కర్నూలు జిల్లా, కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ నుండి శ్రీరామ్ నగర్ వరకు మంజూరు చేసిన బీటీ రోడ్డు నిర్మా ణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆ గ్రామ ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే కసిరె డ్డి నారా యణరెడ్డిని కోరారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరె డ్డిని ఆ గ్రామ ప్రజలు, నా యకులు, యు వత శుక్రవారం హైద రాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా వినతి పత్రా న్ని అందజేశారు. గ్రామపంచాయతీ తర్మికల్ నుంచి శ్రీరామ్ నగర్ సు మారు ఐదు కిలో మీటర్ల వరకు మ ట్టి రోడ్డు ఉందని, అది కూడా గుం తల మయంగా మారడంతో వర్షా లు పడితే నడక నరకయాతంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రతీ రోజు పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలు నిత్యం తమ అవస రాల కోసం జిపి లేదా నియోజక వర్గానికి రాకపోకలు సాగించాలంటే నరక యాతన అనుభవిం చాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతినెల రేషన్ బియ్యం కోసం తర్నికల్ గ్రామానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతు న్నామని పేర్కొన్నారు. మట్టి రోడ్డు, గుంత లతో ఉండడంతో వాహనాలు రాకపోక లకు తరచు ప్రమాదాలు జరుగుతు న్నాయని, ప్రజలకు ఇబ్బందులు కల గకుండా తర్నికల్ నుంచి శ్రీరామ్ నగర్ వ రకు నిర్మించనున్న బీటి రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే అనుకూలం గా స్పందించినట్లు గ్రామస్తులు కె. సాయి కిరణ్, జి. జగదీష్ తదితరులు తెలిపారు.

## మాజీ ఉపసర్పంచ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే...



**వెలుతురు, కల్వకుర్తి 25 జూలై :**
తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచి శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వ కుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శనివారం మండల ముఖ్య నా యకులు కాసు శ్రీనివాస్ రెడ్డి తదిత రులతో కలసి బాధితుడిని పరామ ర్శించారు. ఈ సందర్భంగా వైద్యు లను శ్రీశైలం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటా మని ఎమ్మెల్యే ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం గ్రామంలో మంచినీటి, కుక్కల సమస్యలు నివారించాలి.
## - డివైఎఫ్ఐ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 25**
కొమ్మయిగూడెం గ్రామంలో నెలకొన్న మనిషినీటి సమస్య, కుక్కల బెడదను నివారించాలని, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానకొండ రామచంద్రం అన్నారు. డివైఎఫ్ఐ కొమ్మాయిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ, గ్రామంలో నీటి ఎద్దడి నెలకొని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వాధికారుల దృష్టి సాధించి నూతన బోర్ వేయించి గ్రామానికి మంచినీటిని అందించాలని, గ్రామంలో కుక్కల బెడద తీవ్రతరం కావడంతో పెద్దలు,చిన్నలు గాయాల పాలవుతున్నారని, గొర్రెలు,మేకలు,పశువులను గాయపరుస్తున్నాయని కుక్కల బెడదను నివారించడం కోసం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు జల్లెల మల్లేశం,ఆకిటి శ్రీను, కొండగడప చరణ్, గోలి ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## రవ్వ అనసూర్య మరణం పార్టీకి తీరని లోటు

### - మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 25**
మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు రవ్వ అనసూర్య ఇటీవల గుండెపోటుతో,మరణించారు. వారి దశదినకర్మకు మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల లేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రవ్వ అనసూర్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి



పిట్ట మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఇడేం శ్రీనివాస్, ఎడ్ల రామచంద్రారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరికి నలు దిక్కులు అద్వానంగా ఉన్న రోడ్లు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 25**



మండలం ఉత్తటూరు గ్రామంకి నల్లుదిక్కుల రోడ్లు ఉన్న అన్ని గుంతలమయంతో కంకర రాళ్లు తేలి ఊరికి రావడానికి ప్రయాణికులు గాని ప్రజలు గాని అనేక ఇబ్బందులు పడుతున్నారని పాలకులు ప్రభుత్వ అధికారులు,పట్టించుకోవడంలేదని మేడి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల నుండి ఉత్తటూరుకు ఇస్కిళ్లకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారని. జనంపల్లి నుండి ఉత్త టూర్ కి రోడ్డు సౌకర్యం లేదు. ఉత్తటూర్ నుండి పిల్లిగూడం మీదుగా కక్కిరేణి వరకు రోడ్డు సౌకర్యం లేదు. ఉత్తటూరు నుండి ఇస్కిల్ల మీదుగా మునిపంపుల బ్యాంకుకు వెళ్లాలన్న చాలా ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారని, దీంతోపాటు ఉత్త టూర్ నుండి మాంద్రకు వెళ్లాలన్న గుంతలమయంతో అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న పాలకులు నిమ్మకు నీరు ఎత్తిన వ్యవహరిస్తున్నారని, వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి గ్రామంలోకి వీలుగా నలుదిక్కుల నుండి ఇతర గ్రామాల వరకు రోడ్డు సౌకర్యం కల్పించి, విద్యార్థులకు అనుగుణంగా బస్సులు వేయాలని కోరారు. గతంలో చిట్యాల నుండి వనిపాకల ఉత్తటూరు ఇస్కిల్లా కక్కిరిని వరకు ఉదయం సాయంత్రం బస్సు నడిచేదని ఇప్పుడు అది.

## అచ్చంపేట మున్సిపల్ ఆఫీస్ కు అంబేద్కర్ చిత్రపటాన్ని అందించిన అంబేద్కర్ సంఘం



**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 25:**
అచ్చంపేట అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ను కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ కు అందజేయడం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట పారిశుద్ధ్యం పై సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తో చర్చించడం జరిగిందని అన్నారు. అచ్చంపేట నగరంలో వెనకబడ్డ కాలనీలైనటువంటి తంగాపూర్ కాలనీ వలపట్ల కాలనీ చింతల్ బస్తి మహేందర్ నగర్ ఇంద్రనగర్ ఆదర్శ కాలనీ ప్రాంతాల పట్ల దృష్టి పెట్టాలని తెలిపారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి తెలియపరచినటువంటి వెనుకబడిన కాలనీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడతామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం ప్రధాన కార్యదర్శి మీసాల ప్రభాకర్ ముఖ్య సలహాదారు బిసమల్ల ఆనంద్ కొంకి విజయ్ కోశాధికారి చెన్నకేశవులు గుడి చైర్మన్ పాతుకుల శ్యాంసుందర్ నార్మల విష్ణు పిల్లి వెంకటస్వామి మైనారిటీ సంఘం నాయకులు శంషుద్దీన్ పాతుకుల అశోక్, రాజు , పాతుకుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## 'పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ వరం'

### - ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెలుతురు, కల్వకుర్తి 25 జూలై:**
పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం ఆర్ఎఫ్ వరం అని కల్వకుర్తి ని యోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్ర భుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అర్హు లందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లి స్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని తలకొండపల్లి, ఆమన గల్ మండలాలకు చెందిన పలువు రు లబ్ధిదారులకు శుక్రవా రం హైదరాబాద్ లోని ఆయన నివాసం లో వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పలువు రు నాయకులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పరిశీలించిన ఎంపీడీవో రాములు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 25**
కొమ్మాయిగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలన చేసి, లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన నిర్మించాలని చెప్పటం జరిగింది. ఎంపిడిఓ రాములు, వారి వెంట , ఎంపీ వో రవూఫ్ అలీ, పంచాయితీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జూలై 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 6 మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైనా 5 లక్షల 11 వేల రూపాయల విలువగల 12 చెక్కులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి పైరవీరులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి ఇచ్చామన్నారు. ఈ సాయం కోసం అవసరమైన అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్య మంత్రి సహాయనిధి అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందన్నారు. అనంతరం చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్ లు బస్వరాజ్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్, అమిత్ కుమార్, ప్రభు పటేల్, నాయకులు శశి వర్ధన్ రెడ్డి, సంతు పటేల్, నాగన్న, మూసాపటెల్, అసిఫ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్పన ఆంజనేయ స్వామి ఆలయంలో నవనాథ్ పారాయణం



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 25 :**
నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్పేట్ కల్పన ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం నవనాథ్ పారాయణము అంతర్గాం పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, పురోహితులు మోహన్ జోషి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాలన కార్యక్రమము 41 రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గున్నాల నర్సింలు,సామల బషెట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక హనుమాన్ చాలీసా

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 25 :**



నారాయణఖేడ్ పట్టణంలోని కల్పనా ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా 26-07-25 రోజున 8:45 నిమిషాలకు సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమము నిర్వహించబడును 9 గంటలకు మహా హారతి కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు ప్రార్థులు కాగలరని ఆలయ కమిటీ బాధ్యులు కోరుతున్నారు..

## దళిత స్మశాన వాటిక రోడ్డును పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది

### ఎమ్మార్పీఎస్ గ్రామ అధికార ప్రతినిధి డీకే మాదిగ డిమాండ్

**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 25:**
కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామ దళితుల స్మశాన వాటిక దగ్గరకు వెళ్లాలంటే ఆ దారి చాలా ఇబ్బందిగా మారింది ఎవరైనా స్వర్గస్తులైతే వారిని స్మశాన వాటికకు తీసుకొని వెళ్లడానికి దారి వెంట మొత్తం బురదమయం అయ్యింది, ముందే వర్షాకాలం కాబట్టి వర్షపు నీరు చుట్టుపక్కల ఇండ్లలో ఉన్న వాళ్లు కూడా రోజువారి వాడిన నీళ్లు వదలడంతో నీరు రోడ్డు మొత్తం చాలా బురదమయమైపోయి పాదాచార్యులు స్మశానవాటికకు వెళ్లలంటే మొత్తం రోడ్డు వెంట ఫాకర పట్టి రోడ్డు వెంట వెళ్తుంటే కాళ్లు జారిపోయి బురదలో దిగబడి బురధలోనే పాదరక్షకులు ఇరుక్కొని పోతున్నాయి. కాబట్టి సదరు గ్రామపంచాయతీ కార్యదర్శి సత్వరమే ఆ రోడ్డును గట్టి మొరము వేసి బాగు చేయాలని తెలిపారు. అదేవిధంగా వచ్చేనెల మొదటి వారంలో బోనాల పండుగ ఉన్నది బోనాలు తీసుక వెళ్లే భక్తులు ఆ రోడ్డు వెంటనే వెళ్తారు కాబట్టి కచ్చితంగా గ్రామపంచాయతీ నిధులతో ఆ రోడ్డును ఎంత తొందరగా బాగా చేస్తే అంత మంచిదని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలో ఎక్కడ చూడు! రోడ్ల వెంట భురధమయం సీసీ రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు



లేక ప్రజలు రోడ్డు మీదనే బట్టలు ఉతికే కార్యక్రమాలను నియంత్రించాలని కోరారు. రోడ్డు పై నీరు పోయి మొత్తం ఫాకార పట్టి, చాలామంది జారీ కింద పడిపోయి దవఖానకోలేక మంచానికే పరిమితమవుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వారి సిబ్బంది చేత! రోడ్ల మీద బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్మశాన వాటికకు వెళ్లే దారి అతి తొందరగా మరమత్తు చేసి దళితులకు న్యాయం చేయాలన్నారు లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని, ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అధికార ప్రతినిధి డీకే మాదిగ, గ్రామ అధ్యక్షులు చారకొండ రామ్ మాదిగ, ఉపాధ్యక్షులు బైరబోగుల నిరంజన్ మాదిగ, పి సలాకర్ వర్మ మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎస్ కార్యదర్శులు శ్రీకాంత్ మాదిగ, రాము మాదిగ, ప్రధాన కార్యదర్శి చారకొండ నిరంజన్ మాదిగ, కోశాధికారి బైరపోగుల రాజు మాదిగ, ప్రచార కార్యదర్శి, వీరపొగు వెంకట స్వామి మాదిగ, గౌరవ సలహాదారులు చారకొండ రాముడు, చారకొండ కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

**- నిమ్జ్ ను సందర్శించిన కలెక్టర్ పి. ప్రావీణ్య**

**- నిమ్జ్ లో మౌలిక వసతుల పరిశీలన..**

**జహీరాబాద్ వెలుతురు జూలై 25:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ (NIMZ) కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఝరాసంగం మండలం చిలపల్లి తండాలోని నిమ్జ్ భూములను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిమ్జ్ భూముల మ్యాప్ ను పరిశీలిస్తు, ఇప్పటివరకు సేకరించిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా సేకరించవలసిన భూములను వేగవంతంగా సేకరించాలని



అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిమ్జ్ లో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నిమ్జ్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ...నిమ్జ్ ప్రాజెక్టు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో చర్చించి వీలైనంత త్వరగా భూ సేకరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు భూముల కోల్పోతున్న రైతుల సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. భూముల సేకరణ విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిమ్జ్ ఏర్పాటు అయ్యే ప్రాంతాన్ని కలియ తిరుగుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. నిమ్జ్ లో మౌలిక వసతుల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏ ప్రాంతాల్లో ఇంకా భూసేకరణ జరపాల్సి ఉందొ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.నిమ్జ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని అనంతరం భూసేకరణ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానలో పోటీ చేస్తాం

**- బీజేపీ మండల ప్రభారి తోట చంద్రశేఖర్**

**జహీరాబాద్ వెలుతురు జూలై 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని మొగుడంపల్లి మండలంలో శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం బీజేపీ మొగుడంపల్లి మండల అధ్యక్షులు శ్రీలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తోట చంద్రశేఖర్ ( మండల ప్రభారి)గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బీజేపీ ముఖ్య నాయకులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేసి ఎంపీపీని, జెడ్పిటిసి ని కైవసం చేసుకుంటామని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని ఆరు గ్యారెంటీల పథకాలను సంపూర్ణంగా అమలు చేయడం లేదని, మాటల ద్వారానే ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నారని, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాలలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ద్వారా అనేక గ్రామాలు అభివృద్ధి చెందాయని, గ్రామాలకు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని వాటిని పట్టించుకుంటే నాథుడు లేదని వారు



దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రామన్న మల్లికార్జున స్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జగన్నాథ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, నాందేవ్, నాయకులు రవీంద్ర నాయక్, జగన్నాథ్ హిందూస్, వెంకట్, జగదీష్, రమేష్, రామ్ శెట్టి, సుభాష్, ప్రకాష్,స్వామి, అజయ్, దేవరాజ్, శంకర్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## పొలం వద్ద ఆపిన ద్విచక్ర వాహనం మాయం...




**జహీరాబాద్ వెలుతురు జూలై 25:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం హద్నూర్ పిఎస్ పరిధిలో ద్విచక్ర వాహనం చోరికి గురైన ఘటన చోటు చేసుకుందని హద్నూర్ ఎస్ఐ డి. సుజిత్ శుక్రవారం మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో వారు వెల్లడించిన వివరాలు... న్యాల్కల్ మండలం గంగ్వార్ గ్రామానికి చెందిన నడుమిదొడ్డి అశోక్ మెటల్ కుంట గ్రామానికి వచ్చే దారిలోగల తన పొలం వద్ద TS 15 FH 8026 అనే స్పెలండర్ ను ఆపి పొలంలోకి వెళ్ళి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళినట్లు తెలిపారు. ఈ మేరకు ద్విచక్ర వాహన యజమాని నడుమిదొడ్డి అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. అదేవిదంగా పై నంబర్ గల స్పలెండర్ వాహనం ఎవ్వరికైనా ఆగపించినచో వెంటనే హద్నూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు

### - హర్షవ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు..

**జహీరాబాద్ వెలుతురు జూలై 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఉజ్వల్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ధనసిరి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో మొదటి సారిగా ఉప్పర్ పల్లి తండా గ్రామంలో మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర



రాజనర్సింహ వచ్చారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరుకి కృషి చేయ్యాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో వారు సానుకూలంగా స్పందించి మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు మంజూరు చేశారు అని వారు తెలిపారు. మొగడంపల్లీ మండలంలోని ఉప్పర్ పల్లీ తండా గ్రామంలో మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరుకి కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహకి, ఎం.పి.సురేష్ శెట్కార్ కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డికి, రాష్ట్ర నాయకులు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డికి హర్షవ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి.ప్రియాంక గుండా రెడ్డి,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు గోపాల్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందర్, గోవర్ధన్ రెడ్డి, రూప్ సింగ్, రాజు పవార్, కన్నా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# బిజెపి సత్తా చాటాలి...





**మద్దూరు వెలుతురు జూలై 25:** భారతీయ జనతా పార్టీ మద్దూర్ మండలం, అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బొంగోని సురేష్ గౌడ్ ఈ సమావేశంలో వారు గారు మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోంది. బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుల, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుండి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి కైవసం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాపాక బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ కూరెళ్ల కిరణ్ గౌడ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కొండా నాగమణి, ప్రధాన కార్యదర్శులు బొంగోని బాలు, బియ్య రమేష్,సోగాలా మనోజ్,కృష్ణా రెడ్డి, మేక సుదర్మ, చింతల రాజు, చందు, శ్రీకాంత్, బాలకృష్ణ, రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సిపిఐ మండల కార్యదర్శిగా ఎం లక్ష్మణ్



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 25 :**
నారాయణఖేడ్ మండల మహాసభ శుక్రవారం నాడు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాటుపడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. మండలాల మహాసభ మరియు డివిజన్ మహాసభ అనంతరం జిల్లా మహాసభ నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా ప్రేమ్ కుమార్, కమిటీ సభ్యులుగా శ్రీమాన్ తుకారం రెడ్డి, అరవింద్,ఆకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూప్పల అశోక్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఖేడ్ మండల కార్యదర్శిగా ఎం లక్ష్మణ్ ఎన్నిక



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 25 :**
నారాయణఖేడ్ పట్టణంలో సిపిఐ మహాసభ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది నూతన మండల కార్యదర్శిగా ఎం లక్ష్మణ్ సహాయ కార్యదర్శిగా ప్రేమ్ కుమార్ కమిటీ సభ్యులుగా పుప్పాల అశోక్ అవినాష్ అరవింద నిఖిల్ తదితరులు అనుకోవడం జరిగింది.

## ఖేడ్ లో బిఆర్ఎస్ - బనకచర్ల
# జంగ్ సైరెన్ కార్యక్రమం



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 25 :**
నారాయణఖేడ్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి కృష్ణ నదు ల అనుసంధానం తో బనకచర్ల లో నిభందనలకు విరుద్ధంగా చేపట్టిన ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జంగ్ సైరెన్ కార్యక్రమాన్ని ఈరోజు నారాయణఖేడ్ లోని వివిధ కళాశాలలో గౌరవ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు మరియు నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్ ఆద్వర్యంలో జిల్లా కోఆర్డినేట్ రాజేందర్ నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జరుగుతున్న నష్టాన్ని కరపత్రాలను పంపిణీ చేసి వివరంగా వివరించడం జరిగినది. కేంద్ర జలసంఘం ఆమోదం, సిడబ్ల్యుసి ఆమేదం, అపెక్స్ కమిటీ ల అమోదం లేకుండా వరద జలాలలో మన తెలంగాణకు రావలసిన వాట తేల్చకుండా ప్రాజెక్టు నిర్మాణం అక్రమం అని తెలపడం జరిగినది.దీనికి సంభందించి మాజీ నీటిపారుదలమాత్యులు తన్నీరు హరీష్ రావు ఇచ్చిన ప్రెస్ మీట్ ను చూడాలని తెలిపినారు.. అదేవిధంగా కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్సూర్, సంగారెడ్డి బిఆర్ఎస్ నియోజకవర్గం అధ్యక్షులు శ్రీహరి, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, పవన్ పాటిల్, లక్ష్మణ్ నాయక్, నర్సింలు యాదవ్, శంకర్ నాయక్ గణపతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్ , ఆందోళ్ నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు, మల్గొండ ,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## బర్దిపూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనఖీలు చేసిన జిల్లా కలెక్టర్

**- బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదు...**

**- మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలలో చేర్పించాలి...**





**జహీరాబాద్ వెలుతురు జూలై 25:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోగల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలలో చేర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థుల పఠన సామర్థ్యం పెంపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతిగదులు, ఉపాధ్యాయుల హాజరుపట్టిక, విద్యార్థుల హాజరు, వంటి అంశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభ్యస విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులందరికీ యూనిఫారమ్స్, పాఠ్యపుస్తకాలు అందరికి అందాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. అలాగే ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపుకల్లెక్టర్ మాధురి , జహీరాబాద్ ఆర్ డి ఓ రామ్ రెడ్డి , సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో జర్నలిస్టులకు ప్రత్యేక ఉచిత వైద్యాన్ని అందించాలి...

**- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 25:**
తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్ లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు,గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం ఢిల్లీ లోని ఆయన నివాసంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో భేటీ అయిన సంఘం నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టు హెల్త్ కార్డులు( %జీసూ%) కేవలం నిమ్స్ లో మాత్రమే చెల్లుబాటు అవుతున్నాయని, గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఈ క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అనుమతించేవారని అయితే ప్రస్తుతం కొన్ని లిమిటెడ్ ఆసుపత్రుల వారు, నిమ్స్ ఆసుపత్రి వారు మాత్రమే వీటిని అనుమతిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. అయితే రాష్ట్రంలో దాదాపు 23 వేల మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వీరి సౌలభ్యం కోసం భువనగిరిలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ( ఎయిమ్స్) లో ఈ హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడటంతో పాటు కొన్ని ప్రత్యేక వసతులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ విషయమై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి తనకు ఇప్పటికే ఈ విషయంలో ఒక ఆలోచన ఉన్నదని, జర్నలిస్ట్ లతో పాటు దివ్యాంగులకు కూడా ఎయిమ్స్ లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా త్వరలోనే సంబంధిత కేంద్ర పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రితో భేటీ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, ఐ జే యూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, ఢిల్లీ అధ్యక్షుడు నాగిల్ల వెంకటేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, నేతలు కొన్నోజు రాజు, మేక గోపికృష్ణ, ముక్కాల సతీష్, రాజ్ కుమార్ గుజరాతి, పబ్బా సురేశ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసింది

**- అధికారం కోసం అడ్డగోలు హామీలి చ్చిన కాంగ్రెస్ , ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైంది.**

**- జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పడరాని పాట్లు పడుతుంది.**

**- కాంగ్రెస్ ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదు..**

**- జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెబుతాం... కాషాయ జెండా ఎగరవేస్తాం..**

**- బిజెపి జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ వ్యాఖ్యలు**





**కరీంనగర్ వెలుతురు జూలై 25:**
కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని, ఆహామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని, నేడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతుందని, ప్రజలను మళ్లీ మోసం చేయడానికి కొత్త రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని, బిజెపి జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ అన్నారు బిజెపి కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. పథకాల అమలు కోసం దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అరకోర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ అరకోర చేసిందని, పింఛన్లు అందించడం లేదని, నిరుద్యోగ భృతిని అటకెక్కించిందని , ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చెప్పిన లెక్కలేనన్ని హామీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికీ అర్థమైందని , మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసానికి ప్రతిఫలం లభించిందని , అందుకే లోగోడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలు పెట్టిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంతో రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. 10% రిజర్వేషన్లు ముస్లింలకు వర్తించే విధంగా బీసీ రిజర్వేషన్ ను చేపట్టిందన్నారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన , ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం లభిస్తుందన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి నాయకులు జవ్వాజీ రమేష్ కడార్ల రతన్ కుమార్ వేముల అనిల్ కుమార్ కోమటిరెడ్డి అంజన్ కుమార్ సోమినేని కరుణాకర్ గుడిసెల రంజిత్ పోర్తి అనిల్ వివిధ మోర్చాలఅధ్యక్షులు,నాయకులు,శక్తి కేంద్రం ఇంఛార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు హాజరయ్యారు.

## అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25** ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి డి.అంజయ్య లతో కలిసి సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఎ.పి.ఎం.)లకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ప్రక్రియ చేపట్టారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెర్ప్ సి.ఈ.ఓ. ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో సెర్ప్ ఎ.పి.ఎం.లుగా ఎక్కువ కాలం ఒకే ప్రాంతంలో పని చేస్తున్న వారిని బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎ.పి.ఎం.లుగా పని చేస్తున్న 20 మందికి వారి సీనియారిటీ ప్రకారం ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న
# మినీ జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25**
జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 10.30 గం?లకు మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థలో హైదరాబాద్ ప్రాంతంలో పని చేసేందుకు 40 ఫార్మాసిస్టు (స్త్రీ/పురుషులు), 20 ట్రైనీ ఫార్మాసిస్టు (పురుషులు), 30 ఫార్మసీ అసిస్టెంట్ (పురుషులు), 10 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ (పురుషులు) పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు ఎస్.ఎస్.సి./ఇంటర్/ డి/బి/ఎం-ఫార్మసీ డిగ్రీ అర్హత కలిగి 18-35 సం?ల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు 8247656356, 7702284181, 9963452486, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సిబ్బంది సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలి

**- జిల్లా పశు వైద్య- పశు సంవర్ధశాఖ అధికారి డా. ఈ. శంకర్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25**

జిల్లా పశు వైద్య పశు సంవర్ధశాఖ సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాలలో గల పశు వైద్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేంద్రాలలోని సౌకర్యాలు, రికార్డులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, మేలు రకమైన యాజమాన్య పద్దతులు పాటించాలని, అదే విధంగా పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు సంబంధిత మండల పశు వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు.

# మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

**- భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల**



**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**

వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి

# తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**

తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. ఆగస్ట్ 1నుండి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. 11,12 తేదీల్లో మొదటి విడత వెబ్ ఆప్షన్లు, 16న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్ట్ 18 నుండి 21 వరకు కాలేజీల్లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి వుంటు-ందని అన్నారు. లాసెట్ అడ్మిషన్లకు ఆగస్ట్ 4 నుండి 14 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. 16,17 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, 22 సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. 22 నుండి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉంది.

## సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

**- తెలంగాణ ఆత్మగౌరవం రేవంత్ తాకట్టు**

**- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద**



**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**

బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించ డమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీ-ఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీ-ఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం పథకాల ఫలాలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25**



అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, మండల తహసిల్దార్ రాజ్ మనోహర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు




నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ-సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 2 విడతలలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 18 వేల వరకు రేషన్ కార్డుల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జన్నారం మండలంలో 1 వేయి 847 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 722 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు పూర్తి వివరాలతో ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈసారి 10వ తరగతిలో 97 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో ఆడపిల్లలకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 65 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులతో పాటు గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారితో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు, విషజ్వరాల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25**







వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పంచాయతీ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పరిషత్ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం అయినందున భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంటు వ్యాధులు, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, గ్రామపంచాయతీలలో బైలార్వల్ స్ప్రే, బయోటెక్స్ స్ప్రే చేయడంతో పాటు వారానికి ఒకసారి ఫాగింగ్ చేయాలని తెలిపారు. వైరల్ జ్వరాలు అధికంగా ఉండే మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు రాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా పైప్లైన్ల లీకేజీలను తక్షణమే పరిష్కరించి నీరు కలుషితంగా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్. ట్యాంకులను నెలలో 3 సార్లు ఖచ్చితంగా శుభ్రపరచాలని తెలిపారు. వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులతో వార్డుల వారిగా బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు కృషి చేయాలని తెలిపారు. 2 నెలలు జిల్లా యంత్రాంగం చాలా అప్రమత్తంగా ఉండాలని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాలలో అన్ని అందుబాటులో ఉండాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణమే సంప్రదించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలను అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

**- విజిలెన్స్ సోదాల్లో బంగారం, నగదు పట్టివేత**

**భువనేశ్వర్,జూలై25( వెలుతురు):**

ఒడిశాలో మరో భారీ అవినీతి చేప పుట్టబడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదుతోపాటు- బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు , రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపూర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపూర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు-, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు- ఉన్నట్లు- తేలిన సంగతి తెలిసిందే.

నాయక్ పేరుతో 53 ప్లాట్లు-, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు- రిజిస్టర్ అయినట్లు- గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

# పీ-4 మోడల్‌లో బిసి హాస్టళ్ల అభివృద్ధి

- ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం
- సామాజిక బాధ్యత కింద పేదల అభివృద్ధి
- మంత్రి సవిత పిలుపు



**అమరావతి,జూలై25( వెలుతురు):**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు- వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటు-ంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు- కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు- భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ కు దీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు- సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు- మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు- అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించ వచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు- చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు- లైబ్రరీలు కూడా ఏర్పాటు- చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు- విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీ-రియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# తెలంగాణలో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణల



**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**


సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీ-ఆర్, హరీశ్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు- హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహోంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని పేర్కొన్నారు. ఫోన్లు ట్యాప్ చేస్తున్నట్లు- సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు చెప్పాడని అన్నారు. శుక్రవారం కేబినెట్ మీటింగ్ జరగాల్సి ఉందని.. కానీ తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పేందుకు మంత్రులంతా ఢిల్లీకి వెళ్లారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఢిల్లీలో పెద్ద పంచాయతీ అవుతుందని పేర్కొన్నారు. అందుకే కేబినెట్ సమావేశం రద్దు చేసుకుని ఢిల్లీలో పంచాయతీ నడుస్తుందని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై తేల్చేవరకు కేబినెట్ మీటింగ్‌కు రామని మంత్రులు చెప్పారంట అని అన్నారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు.

# జూపల్లి మమ్మల్ని ఏం పీకలేడు...!?

- జూపల్లి కాదు వాళ్ళ అమ్మ మొగుడు చెప్పినా వినం...!
- ఎవ్వడు మమ్మల్ని ఏమి చేయలేరంటూ బెదిరింపులకు దిగిన కృతిక ఆసుపత్రి యాజమాన్యం...!
- ఆక్సిడెంట్ బాధితులకు తక్కువ ఫీ అంటూ ఎర....!
- ఆక్సిడెంట్ అయ్యి ప్రభుత్వ ఆసుపత్రికి చేరగానే మీ ఫోన్ నెంబర్ గయాబ్...!
- మిమ్మల్ని రక్షిస్తాం అంటూ బాధితుల అటెండెంట్ లకు ఫోన్ ద్వారా ఆశ...!
- కేవలం ఐదు వేలు కడితే అడ్మిషన్ అంటూ నీతులు..!
- జాయిన్ అయ్యారా లక్షలకు లక్షలు బాదుడే...!
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లానే టార్గెట్...!
- నిద్రావస్థలో డి.యం.హెచ్.ఓ మరియు వైద్య అధికారులు...!
- ఆయాలను ముందు పెట్టి రేప్ కేసులు, చీటింగ్ కేసులు పెడతాం అంటూ బెదిరింపులు...!







**హైదరాబాద్ వెలుతురు జూలై 25, :**

వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా దిల్సుఖ్ నగర్ గడ్డి అన్నారంలో ఉన్న క్రితిక ఆసుపత్రి ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న వైనం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో ఆక్సిడెంట్ అయ్యిందా మీరు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళారా...! అక్కడ మిమ్మల్ని పట్టకుండా హైదరాబాద్ అంటూ రెఫర్ చేశారా... అక్కడే కాచుకొని కూర్చున్న క్రితిక ఆసుపత్రి దొంగలు మిమ్మల్ని మాటల్లో పెట్టి మీ ఫోన్ నెంబర్ తీసుకుంటారు. 108లోకి బాధితులను ఎక్కించగానే మీకు క్రితిక ఆసుపత్రి యాజమాన్యం నుండి ఫోన్ వస్తుంది. ఇది ఎలా అని మీరు ఆలోచించేలోపే కేవలం ఐదువేలు ఫీ కట్టి జాయిన్ అవ్వొచ్చు. అతీతక్కువ బెడ్ మరియు ఐ సి యు చార్జెస్ హైదరాబాద్ లో ఎక్కడ దొరకని చౌకైన అత్యంత కార్పొరేట్ వైద్యం క్రితిక ఆసుపత్రిలో ఉంటుందని మోస పూరిత ధోరణితో ఆ యాజమాన్యం ఫోన్ వస్తుంది. ఇది ఏదో మేము చెబుతున్న విషయం కాదు స్వయంగా అనేకమంది బాధితులమొర. అదేవిధంగా ఓ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కోడేరు స్థానిక ఒగ్గు రాములు అనే వ్యక్తి బైక్ పై హెల్మెంట్ ధరించి వస్తుండగా 11కే.వి విద్యుత్ వైర్లు లాగుతున్న కాంట్రాక్టర్ టీం రోడ్డుపై వెళ్తున్న వాహనాలకు ఏ విధమైన పని నిబంధనలు పాటించకుండా వ్యవహారిస్తుండగా వైర్లు ఒక్కసారి లాగటంతో బైక్ పై వెళుతున్న రాములు గొంతుకు తాకి గొంతుతెగింది. హుటా హుటిన నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ సీరియస్ గా ఉందని చెప్పి హైదరాబాద్ కు రెఫర్ చేశారు. అయితే అక్కడే కాచుకొని కూర్చున్న ఒక వ్యక్తి బాధితుడి కుమారుడు సురేష్ ఫోన్ నెంబర్ తీసుకొని కృతిక ఆసుపత్రి యజమాని నరసింహ కు ఇవ్వటం అక్కడి నుండి బయలుదేరగానే ఫోన్ లో పైన చెప్పిన ఎర కార్యక్రమం, తరువాత ఆసుపత్రి లో అడ్మిట్.. ఆ తదుపరి కేవలం మూడు రోజులకు మూడు లక్షలు బిల్లు వాయింపు అన్ని చక చక జరిగిపోయాయి. ఇవన్నీ తప్పదనుకొని జేబులో ఉన్న డబ్బులు అన్ని గుల్ల అయ్యాక మేము ఈ బిల్లులు కట్టలేము మమ్మల్ని డిశ్చార్జ్ చేస్తే మేము గాంధీకో, నీమ్స్ కో వెళతాం అంటే ఇంకో రెండు లక్షలు కట్టండి అంటూ పేషంట్ చావుబ్రతుకుల్లో ఉన్నాడంటూ ఎమోషనల్ బ్లాక్మెయిల్ కు దిగటంతో వారి నియోజకవర్గం ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావ్ కు తెలపగా అతను యదావిధిగా ఫోన్ చేసి ఇప్పటికి వాళ్ళు కట్టింది ఎక్కువే వారిని డిశ్చార్జ్ చేయమంటే సరే అని చెప్పి రాత్రి పదకొండు గంటల సమయంలో పిలిచి జూపల్లి కాదు వాడి అమ్మ... మో... డు వచ్చినా మమ్మల్ని ఏమి పీకలేరు అంటూ బెదిరింపులకు దిగటం జరిగింది. ఎక్కన్నో నాగర్ కర్నూల్ నుండి వచ్చి మమ్మల్ని బెదిరించుడెందిరా.. సీఎం వచ్చినా మమ్మల్ని ఏం చేయలేడు అంటూ వారికి నచ్చిన విధంగా ప్రత్యేక గదిలోకి పేషంట్ అటెండర్ లను పిలిచి బెదిరింపులకు దిగటం అన్ని చక చక జరిగిపోతుంటాయని బాధితులు మొర పెట్టుకున్నారు. అంటే ఒక మంత్రి ఫోన్ చేస్తేనే ఏం పీకలేడు అన్నారంటే దీనివెనుక ఎంతటి యవ్వారం ఉందో ఆలోచించవచ్చు. మరి మంత్రి జూపల్లి ఈ ఆసుపత్రిని ఏం పీ...లేడా నియోజకవర్గ ప్రజలకు ఏం చెబుతాడు ఇటువంటి దారుణ చర్యలకు పాల్గొనే ఆసుపత్రికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సైతం ఫోన్ చేసినప్పటికీ ఏ విధమైన స్పందన లేదని అక్కడ ఉన్న ఆక్సిడెంట్ పెషేంట్స్ అందరు నారాయణ పేట్, నాగర్ కర్నూల్ గద్వాల ప్రాంతం వారు కావటంతో పూర్తి స్థాయిలో విచారణ చేస్తే ఈ గ్యాంబ్లింగ్ అంశాలు బయటకు రావటం విశేషం.



# రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం వ్యూహాలు

## పర్యాటక శాఖ మాస్టర్ కార్డు వర్క్‌షాప్



**విజయవాడ,జూలై25( వెలుతురు):**

విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు కల్పించడం, సాధారణ క్షణాలను అసాధారణ కథలుగా మలిచే సదుద్దేశంతో ప్రతి అమూల్యమైన అనుభవం జీవితకాలం నిలిచే జ్ఞాపకాలను సృష్టించడానికి విజయవాడ ఆటోనగర్ లోని ఏపీ పర్యాటక శాఖ కార్యాలయంలో మాస్టర్ కార్డు వర్క్‌షాప్ జరిగింది. మాస్టర్ కార్డు వర్క్ షాప్ ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలు, విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు అందించేందుకు అవసరమైన విధానాలు రూపొందించడం, కార్డు హోల్డర్ల అభిరుచులు, ప్రపంచస్థాయి ఈవెంట్లను యాక్సెస్ చేయడానికి అవసరమైన అంశాలపై కీలక చర్చలు జరిగాయి. భవిష్యత్ అంతా టూరిజందే అని పేర్కొని అందుకు తీసుకోవాల్సిన చర్యలను సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ లు నిర్దేశించిన నేపథ్యంలో ఆ దిశగా పర్యాటక శాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక రంగానికి అద్భుతమైన ట్యాగ్‌లైన్, మంచి థీమ్ సిద్ధం చేసే అంశంపై చర్చించింది.. త్వరలోనే సంబంధిత ట్యాగ్ లైన్ సిద్ధం చేసి సెప్టెంబర్ లో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని మాస్టర్ కార్డు వర్క్ షాప్ లో అధికారులు ప్రతిపాదించారు. అదే విధంగా సాంస్కృతిక, ఇతర మంత్రిత్వ శాఖ అధికారులతో సంబంధాలను సులభతరం చేయడం, ప్రభుత్వ యాజమాన్యంలోని ఛానెల్‌లలో సోషల్ మీడియా ప్రమోషన్‌కు మద్దతు కల్పించడం, పర్యాటకులు లీనమయ్యే అనుభవాలను రూపొందించడంలో సహకారం పొందడం, వారసత్వ ప్రదేశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వడం, భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాస్టర్ కార్డ్ హోల్డర్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులకు అమూల్యమైన జ్ఞాపకాలను కల్పించడం, వారితో కలిసి పనిచేయడానికి తాము ఎదురుచూస్తున్నామని చెప్పడమే లక్ష్యంగా వర్క్ షాప్ జరిగిందని ఏపీటీ-డీసీ ఎండీ ఆమ్రపాలి కాట ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం వేగంగా వృద్ధి చెందుతుందని, త్వరలోనే దక్షిణాసియాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక విడిది కేంద్రంగా, ప్రధాన గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంగా పెట్టు-కున్నామన్నారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఖ్యాతిని,సాంస్కృతిక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటాలన్న సదుద్దేశంతో మాస్టర్ కార్డు వర్క్ షాప్ జరిగిందని అధికారులు తెలిపారు. విభిన్న పర్యాటక అనుభవాల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు మరుపురాని అనుభవాలు ఇవ్వడమే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాంతాలను నాలుగు సర్క్యూట్ లను విభజించి సర్క్యూట్ లను పర్యాటక శాఖ రూపొందించింది. అందులో భాగంగా అరకు, వైజాగ్ రీజియన్ ద్వారా గిరిజన సంస్కృతిని పరిచయం చేయడం, గిరిజనులతో మమేకం అయ్యేలా, స్థానికంగా తయారయ్యే వస్తువులను పర్యాటకులు స్వయంగా వీక్షించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఉభయ గోదావరి సర్క్యూట్ ద్వారా గోదావరి బ్యాక్ వాటర్ అందాలు, కొబ్బరి చెట్ల మధ్య, బోటు-లో ప్రయాణ అనుభవాల కల్పన, సూర్యలంక, చీరాల సర్క్యూట్ ద్వారా తీర ప్రాంత జీవనం, మత్స్యకారుల జీవనశైలి, చేనేత వారసత్వ అనుభూతులను కల్పించాలని నిర్ణయించారు. తిరుపతి సర్క్యూట్ ద్వారా అధ్యాత్మిక అనుభవాలు, నేతన్నల జీవనశైలి, ప్రకృతి సహజ సిద్ధ ప్రాంతాల్లో గడపడం ద్వారా కలిగే అనుభూతులను పర్యాటకులకు కల్పించనున్నారు.సరైన మార్కెటింగ్ ప్రణాళిక, అన్ని బ్రాండింగ్ అవకాశాలను అందిపుచ్చుకునే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని, ఈ నేపథ్యంలో తమ భాగస్వామం అవసరమని మాస్టర్ కార్డు హోల్డర్లను అధికారులు కోరారు.ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న అందరికీ ఎండీ ఆమ్రపాలి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న మాస్టర్ కార్డు హోల్డర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వర్క్ షాపు ద్వారా ఏపీ పర్యాటక శాఖ కల్పించిన అవగాహన, అందించిన అతిథ్యం, తమతో గడిపిన సమయానికి ధన్యవాదాలు తెలిపారు. ఇది గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తమ మద్దతు, పూర్తి భాగస్వామ్యం అందిస్తామని హామీ ఇచ్చారు. వర్క్ షాప్ లో పర్యాటక శాఖ అధికారులు, మాస్టర్ కార్డు హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు ఆయోదింపచేయండి

- బిజెపి నేతలకు పిప్ ఆది శ్రీనివాస్ సవాల్

**హైదరాబాద్,జూలై25( వెలుతురు):**

భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిసిలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, భాజపా అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. మీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం అని ఆది శ్రీనివాస్ అన్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు

## cinema

# విశ్వంభర

## షూటింగ్ బిజీలో చిరంజీవి

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.






# తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ




చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు-కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

# పవన్ అభిమానుల అత్యుత్సాహం

## లండన్‌లో హరిహర వీరమల్ల నిలిపివేత

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు- చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. కాన్ఫెట్టి చల్లిన అభిమానులను థియేటర్ నుండి బయటకు వెళ్లిపోవాలని, ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# నటన నుంచి రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా


## నటుడు ఫహాద్ ఫాజిల్ ఆసక్తికర విషయం వెల్లడి



నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు. వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నారు నటుడు ఫహాద్ ఫాజిల్ . తాజాగావడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమాలకు విరామం ప్రకటించిన తర్వాత తాను క్యాబ్ డ్రైవర్ అవుతానని చెప్పారు. బార్సిలోనాలో క్యాబ్ నడుపుతానని అది తనకెంతో ఇష్టమైన పని అని పేర్కొన్నారు. మేము కొన్ని నెలల క్రితం కూడా బార్సిలోనా వెళ్లాం. నాకెంతో ఇష్టమైన ప్రదేశమది. ప్రేక్షకులు నన్ను తెరపై చూసి 'ఇక చాల్లే చూడలేకపోతున్నాం..' అనుకున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను. ప్రజలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. నేను సరదాగా చెప్పడం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెంతో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడిగితే.. 'ఉబర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పినట్లు- తెలిపారు. ఆమె కూడా ఓకే అన్నదని వివరించారు.

# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి


తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్‌ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రంతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్‌డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.



# వార్ -2 ట్రైలర్ విడుదల

## అదరగొట్టిన ఎన్టీఆర్, హృత్రిక్


జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో




ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ- పడుతోంది.

# జగదీప్ ధన్‌ఖడ్‌కు టైప్ 8 బంగళా

- మాజీలకు ఇక్కడే వసతి



**న్యూఢిల్లీ,జూలై25( వెలుతురు):**
ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న జగదీప్ ధన్‌ఖడ్‌కు కేంద్ర ప్రభుత్వం టైప్ 8 ప్రభుత్వ నివాస బంగళాను కేటాయించింది. ల్యూటియన్స్ ఢిల్లీ ప్రాంతంలో ఉండే -టైప్-8 భవనాలు మాజీ ప్రధాని, మాజీ రాష్ట్రపతుల కోసం ఉద్దేశించినవి. ఇప్పుడు ధన్‌ఖడ్‌కు కూడా ఇక్కడే కేటాయించారు. అత్యున్నత స్థాయి ప్రభుత్వ నివాస బంగళాలను -టైప్ 8గా వర్గీకరించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఈ కేటగిరీ భవనాలనే కేటాయించారు. మాజీ రాష్ట్రపతి, మాజీ ప్రధానులకు కూడా ఇవే భవనాలను ఇస్తారు. మాజీ రాష్ట్రపతులు ఈ భవనాల్లో తాము జీవించినంతకాలం ఉండేందుకు అనుమతి ఉంది. ఈ మేరకు ప్రెసిడెంట్ (ఫెసిలిటీ-స్) రూల్స్-1962లో ప్రత్యేక నిబంధనలను చేర్చారు. పదవి నుంచి దిగిపోయిన వెంటనే మాజీ రాష్ట్రపతికి ఈ భవనాన్ని కేటాయిస్తారు. రాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాముఖ్యత, హోదా, భద్రతావసరాల రీత్యా మాజీ రాష్ట్రపతులకు ఈ బంగళాల్లో జీవితకాలం పాటు- ఉండేందుకు అనుమతినిచ్చారు. ఇక ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థకు అధినేత అయిన ప్రధానికి కూడా రిటైర్మెంట్ తరువాత -టైప్ 8 భవనాన్ని కేటాయిస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కమాండోలతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తారు. మాజీ ప్రధానికి కూడా తన జీవితకాలమంతా -టైప్ 8 భవనంలో నివసించేందుకు అనుమతి ఉంది. అయితే, మాజీ ఉపరాష్ట్రపతులకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ నివాస భవనాలు కేటాయించే నిబంధనలు ఏవీ ప్రస్తుతం లేవు. కానీ, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చినప్పుడు మాజీ ఉపరాష్ట్రపతులకు టైప్-8 భవనం కేటాయించే అవకాశం ఉంది. ఈ భవనాన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఖాళీ చేయకపోతే మార్కెట్ రేటు ప్రకారం అద్దె చెల్లించాల్సి ఉంటుంది.

# రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

- పాఠశాల కూలి ఏడుగురు మృతి



**జయపుర,జూలై25( వెలుతురు):**
రాజస్థాన్ లోని ఝాలవర్ లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝాలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా మరో 40 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు- తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, సహాయక సంబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంపై గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడంతో వర్షం కారణంగా బిల్డింగ్ గోడ కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.

# అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

- కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక




**న్యూఢిల్లీ,జూలై25( వెలుతురు):**
అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైఫ్లిక్స్ వంటివాటిని నిషేధించారు.దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.

# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

- పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి
- అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ



**అమరావతి,జూలై25( వెలుతురు):**
రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు. కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు... న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది... మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది... మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...

ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి... అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి... ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు... వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీ-లు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం... రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి... సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టు-కునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

# ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

- ఎస్సీ,ఎస్టీ కోర్టు విచారణపై స్టేకు నిరాకరణ



**అమరావతి,జూలై25( వెలుతురు):**
డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ కేసు పునర్విచారణ చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టతనిచ్చింది. కాగా, ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాలు చేస్తు ఎమ్మెల్సీ అనంతబాబు పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. అనంతబాబు పిటిషన్ పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు.. స్టే కు నిరాకరించడంతో ఈ కేసు పునర్విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. 2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన ఎమ్మెల్సీ అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది. కేసు విషయంలో న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే మృతుడి తల్లి ఫిర్యాదుపై తదుపరి చర్యలు తీసుకున్నారు. కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ఇటీ-వల ప్రత్యేక దర్యాప్తు బృందం రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరగా.. న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది.

# నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్

- ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం




**న్యూఢిల్లీ,జూలై25( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com